


# బాధ్యత

- వేంపల్లి రెడ్డినాగరాజు

"రారా మల్లేశూ, దారితప్పి వచ్చినట్లున్నావే?" ప్రహరీ గేటు దాటుకుని లోపలికి వస్తున్న మల్లేశును నవ్వుతూనే పలకరించారు జగన్నాథం.

"దారి తప్పి కాదప్పా, సరైన దారిలోనే వచ్చినా" తను కూడా నవ్వుతూనే అంటూ, నేరుగా వరండాలోకి వచ్చి, వాలుకుర్చీలో కూర్చునివున్న జగన్నాథం ఎదురుగా నిల్చున్నాడు మల్లేశు.

"సుశీలా, పల్లె నుండి మన మల్లేశు వచ్చాడు, మంచి ఎండనబడి వచ్చినట్లున్నాడు, నీళ్లు తీసుకురా!" వంటింట్లో కూరలు తరుక్కుంటున్న భార్యకు వినబడేలా కేకవేశాడు జగన్నాథం.

"వస్తున్నానండీ!" అంటూ బదులుగా సమాధానం వినిపించింది.

"ఆ ఇప్పుడు చెప్పు మల్లేశూ, నీ భార్యా, పిల్లలూ, అందరూ కుశలమే గదా?" అడిగాడు జగన్నాథం.

"బాగున్నారు సామీ" జవాబిచ్చాడు మల్లేశు.

"ఏం మల్లేశూ, సుబ్బులు ఎలా వుంది?" చేతిలోని నీళ్ల చెంబును అందిస్తూ ప్రశ్నించింది, వంటింట్లో నుండి వచ్చిన సుశీలమ్మ.

"సుబ్బులు కూడా నాతోపాటుగా వస్తాననింది అమ్మగారూ, రెడీ అయ్యేదానికి లేటయితే, బస్సు అందుకోలేమని నేనొక్కడినే వచ్చినా" చెప్పాడు మల్లేశు.

ఖాళీచేసిన చెంబుని మళ్ళీ ఆమెకే అందిస్తూ.

"వేళకు వచ్చాడు, వాడికి కూడా వండేసెయ్, ఇక్కడే తింటాడు" వెనుదిరగబోతున్న భార్యతో చెప్పాడు జగన్నాథం.

"అమ్మగారూ, సుబ్బులు మీ కోసం పంపిందండీ" వెంటతెచ్చిన చేతిసంచిలోని గుమ్మడికాయ అందిస్తూ చెప్పాడు, మల్లేశు.

"వచ్చిన ప్రతిసారీ ఇలాంటి బరువులన్నీ ఏవో ఒకటి వెంటబెట్టుకుని వస్తావు, ఈ తరహా మర్యాదలు అక్కర్లేదని ఎన్నిసార్లు చెప్పాలయ్యా?" మందలిస్తున్నట్లుగా అంటూనే, గుమ్మడికాయను తీసుకుని లోపలికి వెళ్ళిపోయిందామె.

"నేను రిటైర్ అయ్యింతర్వాత ఖాళీగా వున్న తెలుగు పండిట్ పోస్టు భర్తీ చేసినారా?" తమ పల్లెలోని హై స్కూల్‌లో ఖాళీగావున్న టీచర్ పోస్ట్ గురించి ఆసక్తిగా అడిగాడు జగన్నాథం.

"కొత్త ఐవారు ఎవురూ రాలేదప్పా, ఎగవీధి రామిరెడ్డి కొడుకు వాలంట్రీగా జేస్తాండాడు" చెప్పాడు మల్లేశు.

"టౌనుకు వచ్చిన పని పూర్తయిందా?" చేతిలోని న్యూస్ పేపర్ని మడిచి పక్కనే వున్న మంచంపై పడేస్తూ అడిగాడు జగన్నాథం

"టౌన్లో పనేం లేదు సామీ, మీతోనే ఒకసారి కలిసిపోదామని వస్తి" చెప్పాడు మల్లేశు.

"నన్ను కలవడానికే వచ్చావా? సందేహిస్తా వెందుకు, చెప్పు?" కుతూహలంగా చూస్తూ అన్నాడు జగన్నాథం

"మీతోనే చిన్న పని పడిందప్పా" గొణిగినట్లుగా చెప్పాడు మల్లేశు.

"చల్లకు వచ్చి ముంత దాచినట్లుగా, ఏమిట్రా అసలు విషయం చెప్పకుండా నీళ్లు నములుతూ?" మల్లేశు తాతతండ్రులు తమ కుటుంబానికి పూర్వం నుండీ పాలేర్లుగా పనిచేసినా, అతడు మాత్రం తన ఈడువాడే కావటంతో, వున్న చనువు కొద్దీ కాస్తంత విసుక్కున్నాడు జగన్నాథం.

"నేను బేరానికి పెట్టినా, పల్లెలో కొనేదానికి ఎవురూ ముందుకు రావడం లేదు, మీరేమైనా కొంటారేమోనని..." తడబడుతూ చెప్పాడు మల్లేశు.

''పొలం అమ్మాల్సిన అవసరం ఏం వచ్చింది?, నీకు పెళ్లీడుకొచ్చిన కూతుళ్లు కూడా లేరే?'' అనుమానంగా అడిగాడు జగన్నాథం.

''అర్జంటుగా రొంత 'లెక్క' కావల్ల సామీ.''

'''రొంత' అంటే ఎంత?''

''రెండు లక్షలు'' నూతిలో నుండి వచ్చినట్లుగా వినిపించాయి మల్లేశు మాటలు.

అదిరిపడినట్లుగా చూసిన జగన్నాథం, ఓ అరనిమిషం తర్వాత తేరుకుని, ''చిన్న పని అంటూనే, ఇంత పెద్ద మొత్తంలో డబ్బు కావాలంటున్నావు, పైగా పొలాన్ని కూడా అమ్మకానికి పెట్టానంటున్నావు, ఏదో పెద్ద పనే తలకెత్తుకున్నట్లున్నావే?'' మల్లేశు మొహంలోకే పరికించి చూస్తూ అడిగాడు.

''మా పెద్ద పిల్లోడు సురేశు, ఎస్.ఐ. ఉద్యోగం కోసం నిన్ననెల్లో రాసిండే పరీక్ష పాసైనాడంట, పని రావల్లంటే ఆ మాత్రం లెక్క 'ఖర్చు' పెట్టుకోవల్లంట'' డబ్బుతో తనకు గల అవసరాన్ని వివరించాడు మల్లేశు.

''మన పల్లె స్కూల్లో నేను టీచర్‌గా పనిచేస్తున్నపుడు నా చేతులతో అక్షరాభ్యాసం చేయించిన నీ కొడుకు సురేశ్, ఆ మాత్రం ప్రయోజకుడవుతున్నాడంటే సంతోషంగానే వుందిగానీ, అడిగినంత పెద్ద మొత్తంలో సొమ్ము సర్దుబాటు చేయాలంటే కష్టమేనేమో మల్లేశూ!'' మెల్లగానే అయినా తాను సహాయం చేయడం 'కుదర'దన్న భావం స్పష్టంగా ధ్వనించేలా చెప్పాడు జగన్నాథం ఆలోచనల నుండి బయటపడుతూ. ఈ మాట వింటూనే మల్లేశు మొహం వివర్ణమయ్యింది. ''మీరే అట్లంటే ఎట్ల సామీ, భూమి కొనకుంటే పోనీ పరపతికైనా లెక్కిప్పించరాదా'' కళ్లలో కదలాడుతున్న ఆశను మాటల్లో వ్యక్తం చేస్తూ మళ్లీ అడిగాడు మల్లేశు.

''రెండు లక్షలు చేతులు తడిపితే పని జరుగుతుందని ఎవరు చెప్పారు?'' జగన్నాథం ప్రశ్నించాడు.

''మా పిల్లోని జతలో సదువుకోనిండే ఇంకో పిల్లగాని నాయన చెప్పినాడు, మినిష్టర్ బామర్ది, అయప్పాఇద్దరూ మంచి సావాసగాళ్లంట, తొందరగా లెక్క చేతిలో పెడితే పని గ్యారెంటీగా జరిపించే పూచీ తనదని చెప్పినాడు, అన్ని తావుల్లో తిరిగినా గానీ యాడా కుదరలేదు, కడకు నిన్నే నమ్ముకొని వస్తి'' చెప్పాడు మల్లేశు. దీర్ఘాలోచనలో పడినట్లుగా వున్న జగన్నాథం వైపు చూస్తూ, ''దుడ్లు తెమ్మని వాళ్లు చెప్పిండే గడువు రేపటికి పూర్తవుతాది, ఈ రోజు రాత్రికే పిల్లోడు ఐద్రాబాదుకు ఎల్లబారల్ల'' మళ్లీ తనే కొనసాగింపుగా చెప్పాడు మల్లేశు.

''మన పల్లె స్కూల్లో నేను టీచర్‌గా పనిచేస్తున్నపుడు నా చేతులతో అక్షరాభ్యాసం చేయించిన నీ కొడుకు సురేశ్, ఆ మాత్రం ప్రయోజకుడవుతున్నాడంటే సంతోషంగానే వుందిగానీ, అడిగినంత పెద్ద మొత్తంలో సొమ్ము సర్దుబాటు చేయాలంటే కష్టమేనేమో మల్లేశూ!'' మెల్లగానే అయినా తాను సహాయం చేయడం 'కుదర'దన్న భావం స్పష్టంగా ధ్వనించేలా చెప్పాడు జగన్నాథం ఆలోచనల నుండి బయటపడుతూ.

ఈ మాట వింటూనే మల్లేశు మొహం వివర్ణమయ్యింది. ''మీరే అట్లంటే ఎట్ల సామీ, భూమి కొనకుంటే పోనీ పరపతికైనా లెక్కిప్పించరాదా'' కళ్లలో కదలాడుతున్న ఆశను మాటల్లో వ్యక్తం చేస్తూ మళ్లీ అడిగాడు మల్లేశు.

''మల్లిక పెళ్లి జరిగి రెండు నెల్లేగా అయ్యింది, ఇన్నాళ్లూ ఉద్యోగంలో మిగులబెట్టి బ్యాంకులో జమచేసిన సొమ్మంతా, దాన్ని అత్తగారింటికి పంపటానికే సరిపోయింది, ఇక వర్షాలు రాక పల్లెల్లోని పొలాల్లో ఏ మాత్రం ఫలసాయం అందుతోందో నీకు తెలియని సంగతేం కాదు'' తను ఎందుకు కాదంటున్నాడో కారణం వివరించాడు జగన్నాథం.

''ఇంగోసారి ఆలోచించు సామీ'' ప్రాధేయపూర్వకంగా మరోసారి అడిగాడు మల్లేశు.

అంత పెద్ద మొత్తంలో పైకం సర్దుబాటు చేయడం తన వల్ల కానిపనంటూ మరోసారి స్పష్టం చేసిన జగన్నాథం లేచి నిల్చున్నాడు.

''వంట పూర్తయ్యింది, చేతులు కడుక్కోపో మల్లేశూ, తొందరగా వడ్డించేస్తా'' చెప్పింది వంటింట్లో నుండి బయటకు వచ్చిన సుశీలమ్మ.

''ఆకలిగా లేదవమ్మా, టౌనుకు బయల్దేరేటప్పుడే తినేసొచ్చినా'' మల్లేశు పెదవులు అస్పష్టంగా గొణిగాయి.

వాతావరణంలో మార్పుతో పాటు, పాలిపోయినట్లుగావున్న మల్లేశు మొహాన్నీ, గంభీరంగా వున్న భర్త వాలకాన్నీ గమనించి మళ్లీ లోపలికి వెళ్లబోయింది సుశీలమ్మ.

''మీ మీదే ఎంతో నమ్మకంతో వస్తి, పని జరగలా. పొయ్యొస్తా సామీ'' నమస్కారం పెట్టి వెనుదిరిగాడు మల్లేశు.

సరేనన్నట్లుగా తలూపాడు జగన్నాథం.

000

''ఏం మామా పొయ్యేడే పని ఏమాయ? కాయా, పండా?'' ఇంట్లోకి అడుగు పెట్టిన భర్తను అడిగింది రాజమ్మ, మల్లేశు భార్య.

''కుదరలేదు లేమ్మీ, ఆయప్ప ఇచ్చే రకంగా కనపడలా'' చెప్పాడు మల్లేశు, నీరసం ఆవరించినవాడిలా మంచంపై అడ్డంగా పడుకుంటూ.

''జగన్నాథం పంతులు లేదంటాడని నాకు ముందే తెల్సు, అప్పుడే చెప్తే అడ్డమాట ఏస్తాండావంటారని చెప్పలా గానీ'' అంటూ లోపలికివచ్చాడు రెడ్డెప్ప, మల్లేశు బావమరిది.

''పిల్లోడు ఐద్రాబాదుకు బయలు దేరేది ఈ రోజే రాత్రికే గదా, ఏం చేస్తాం మామా?'' ఆందోళనగా అడిగింది రాజమ్మ.

''ఏం జేసేదానికీ మన చేతుల్లో ఏముండాదమ్మీ, అంతా వాని ఖర్మ, బగవంతుని దయ!'' నిరాశగా నిట్టూరుస్తూ అన్నాడు మల్లేశు.

ఆ మరుసటి రోజు సాయంత్రం....

''రేయ్ మల్లేశూ, నువ్వూ, రాజమ్మా, రేపొద్దున రెడీగా వుండండి, టౌన్లో మా రెండో పిల్లోడు చిల్లరంగడి తెరుస్తావుండాడు, వొచ్చి వక్కాకు తీసుకొనిపోదురు'' పిలిచాడు దిగువ వీధి నారప్ప.


''సరేలే చిన్నాయినా'' అంటూనే, ''టౌన్లో అంగడి పెట్టాలంటే లెక్క దండిగా కావల్ల కదా చిన్నాయనా, ఎట్ల సర్దితివి?'' ఆసక్తిగా అడిగాడు మల్లేశు.

''పిల్లోడు యాపారం చేసుకుంటానంటే మనూరి జగన్నాథం ఐవోరిని 'లెక్క' అడిగినా, నిన్న సాయంత్రమే పిలిపించి 'లక్ష రూపాయలు' ఇచ్చినాడు, పత్రం రాస్తానంటే వొద్దని వొప్పుకోలేదు, రాత్రంతా టౌన్లోనే మండీలు తిరిగి సరుకులన్నీ రెడీ చేసినాం'' చెప్పి, అదే వీధిలో తెలిసినవాళ్లను మరి కొందరిని పిలిచేందుకు వెళ్లిపోయాడు నారప్ప.

''చూస్తివా, ముందు పొయ్యి అడిగితే నీకు లేదని చెప్పి, నీ తర్వాత పోయిన నారప్ప మామను పిల్చి పత్రం కూడా లేకుం

# పాల పొ(ంగ)లి!

కనుమ నాడు పశువుల పండుగ. పశువుల కోసం ప్రత్యేకంగా వండే పొంగలిని 'పాల పొంగలి' అంటారు. దీనికే 'పసుల పొంగలి' అని మరో పేరు కూడా వుంది. గోధనమే మన దేశానికి నిజమైన సంపద. అందుకనే చాలా చోట్లు పశువులను సొమ్ములనీ, ధనం అనీ వ్యవహరించటం కద్దు. తమ సంపద పట్ల తాము ప్రకటించుకునే గౌరవాదరాలకు ప్రతీకగా, కర్షకులు, ఈ పండుగను జరుపుకుంటారు. ఉదయమే లేచి, పశువుల కొట్టాలను శుభ్రం చేసి, ఆ గోవుల ముందే పొంగలి వండుతారు. అది ఉడుకుతున్నంత సేపూ, "పాల పొంగలి! పశువుల పొంగలి!" అని కేకలు పెడుతూ వుంటారు. దేవతలకు ఈ పొంగలిని నివేదించిన తరువాత, అందులో పసుపుకుంకుమలు కలిపి, తీసుకుపోయి తమ పంట పొలాలంతటా ఈ పొంగలిని చల్లుతారు. ఇలా చల్లటాన్ని 'పొలి చల్లటం' అంటారు. దీని వల్ల, ఆ ఏడాది పంటంతా పొల్లు పోకుండా గింజ రాబడి పెరుగుతుందని వారి విశ్వాసం. పూర్వం రక్తం కలిపిన అన్నాన్ని ఇట్లా పొలి అన్నంగా చల్లేవారు.



డగానే 'లక్ష' రూపాయలిచ్చినాడంట ఆ పంతులు. వాళ్ల కుటుంబానికి మీ నాయన, మీ తాత చేసిండే సేవలు కూడా గుర్తుపెట్టుకున్నట్లు లేదు" నిష్ఠురంగా అంది రాజమ్మ.

నిజమేననిపించింది మల్లేశుకు.

వారం రోజుల తర్వాత.....

"పొలాన్ని కొనడం ద్వారానో, అప్పుగా ఇవ్వడం ద్వారానో సహాయం చేసే స్తోమత వుండి కూడా, మనం ఉద్దేశ్యపూర్వకంగానే వెనక్కు పంపినామని, ఆ కారణంగానే వాళ్ల సురేశ్‌కు రావాల్సిన ఎస్.ఐ. ఉద్యోగం రాలేదని మల్లేశూ, వాడి భార్య రాజవ్వా, పల్లెలో చాలామంది వద్ద బాధపడ్డారటండీ" గ్రామంలో జరిగిన దగ్గరి బంధువుల పెళ్లికి వెళ్లివచ్చిన సుశీలమ్మ చెప్పింది, భర్త జగన్నాథంతో.

"అలాగే అనుకోనీలేవే" జగన్నాథం పెద్దగా పట్టించుకోనట్లుగా అన్నాడు, సుశీలమ్మ సున్నం రాసి అందిస్తున్న తమలపాకులు అందుకుంటూ.

"ఈ విషయంలో మీరు చేసింది సబబుగా లేదని నాకూ అనిపిస్తోందండీ!" మెల్లగా అంది సుశీలమ్మ.

ఏమిటన్నట్లుగా చూశాడు భార్య వైపు.

" మల్లేశు అడిగిన సమయానికి మన వద్ద తగినంత డబ్బు వుంది కదా, అతడు అడిగిన సొమ్ము సర్దుబాటు చేసివుంటే వాళ్ల కొడుకు పని జరిగి, ఒక జీవితాన్ని నిండు నూరేళ్లూ నిలబెట్టివుండేవాళ్లం కాదా?" ప్రశ్నించింది.

ఆ మాటలు విన్న జగన్నాథం బిగ్గరగా నవ్వాడు.

భర్త ఎందుకు నవ్వుతున్నాడో అర్థంగాక అయోమయంగా చూసింది సుశీలమ్మ, అతడి వైపు.

"పిచ్చిదానా, నేను సహాయం చేసివుంటే మల్లేశు కొడుకు జీవితం బాగుపడి వుండేదని అందరూ అంటున్నట్లుగా, నువ్వూ వాళ్ళలాగే ఆలోచిస్తున్నావు గానీ, ఎస్.ఐ. పోస్టు కోసం రెండు లక్షలు 'లంచం'గా ఖర్చుచేసి ఉద్యోగం 'కొని' తెచ్చుకొనేవాడు, పెట్టుబడిగా పెట్టిన సొమ్మునూ, దానికయ్యే నెలసరి వడ్డీనీ సంపాదించుకునే క్రమంలో, 'డ్యూటీ' చాటున మరెంతమంది నిరుపేదలను మామూళ్ల పేరిట వేధిస్తాడోనన్న ధోరణిలో ఆలోచించి చూడు... నీకే అర్థం అవుతుంది" చెప్పాడు జగన్నథం, తాంబూలసేవనంతో ఎర్రబడిన తన నాలుకను చూసుకుంటూ.

"వీడు కాకుంటే, అదే పోస్టును అంత కంటే రెట్టింపు సొమ్ము ఖర్చు చేసి మరొకడు సంపాదించుకుంటే మనం ఆపగలమా?" భర్త వాదంతో ఏకీభవించనట్లుగా అంది సుశీలమ్మ.

"జరిగేది ఇంతేనని ప్రతి ఒక్కరూ ఇలాగే అనుకోబట్టే, ఎన్ని ఘోరాలు జరుగు తున్నాయో మనం కళ్లారా చూస్తూనే వున్నాం కదా, అందుకనే 'ఎవరికి వారు తమకు తోచినంతగా ప్రయత్నించా'లనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మినవాడుగా భవిష్యత్తు రోజుల్లో మనకు తెలిసీ మరో లంచావతారం తయారుకాకుండా నాకు చేతనైనంతలో అడ్డుకున్నా" అర్జునుడికి గీతాసారాన్ని బోధిస్తున్న కృష్ణుడిలా చెబుతూ, నిద్ర వస్తోందన్నట్లుగా ఆవులిస్తూ బెడ్ రూం వైపు కదిలాడు జగన్నాథం, తన వంతు 'బాధ్యత'ను ఏ రకంగా నిర్వర్తించాడో వివరిస్తూ.

ఇంతేనని ప్రతి ఒక్కరూ ఇలాగే అనుకోబట్టే, ఎన్ని ఘోరాలు జరుగు తున్నాయో మనం కళ్లారా చూస్తూనే వున్నాం కదా, అందుకనే 'ఎవరికి వారు తమకు తోచినంతగా ప్రయత్నించా'లనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మినవాడుగా భవిష్యత్తు రోజుల్లో మనకు తెలిసీ మరో లంచావతారం తయారుకాకుండా నాకు చేతనైనంతలో అడ్డుకున్నా" అర్జునుడికి గీతాసారాన్ని బోధిస్తున్న కృష్ణుడిలా చెబుతూ, నిద్ర వస్తోందన్నట్లుగా ఆవులిస్తూ బెడ్ రూం వైపు కదిలాడు జగన్నాథం.